క్లుప్తంగా

డిగ్రీ ఫలితాల్లో ప్రతిభ

భద్రాచలంటౌన్: భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు కాకతీయ యూనివర్సిటీ నిర్వహించిన డిగ్రీ సెమిస్టర్ ఫలితాలు– 2024 మూడు సంవత్సరాల సీజీపీఏలో మరోసారి అద్భుతమైన గ్రేడ్ పాయింట్లతో పతిభ కనబ రిచి పట్టణంలోనే మొదటి స్థానంలో నిచిచారు. బీఎస్సీ లైఫ్ సైన్స్ విభాగంలో ఎం.దివ్యశ్రీ 10కి 8.49, బీస్సీ ఫిజికల్ సైన్స్ విభాగంలో ఏ.సాయి దీక్షిత 8.21, బీఏ విభాగంలో ఎం.పి యూష వర్షిని 8.13, బీకామ్ విభాగంలో ఈ.ప్రవళిక 8.06 సీజీపీఏ సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జాన్ మిల్టన్, వైస్ ప్రిన్సిపాల్ డి.భద్రయ్య, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ డి.వీరన్న, అధ్యాపకులు అభినందించారు.

రాపిడ్ ఫీవర్ సర్వే

చర్లరూరల్: చర్లలోని పలు ప్రాంతాలలో వైద్య సిబ్బంది సోమవారం రాపిడ్ ఫీవర్ సర్వే నిర్వ హించారు. ఇంటింటికీ వెళ్లి జ్వరాలు ఉన్నాయా.. లేవా అని ఆరా తీశారు. పరిస రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,నీటి నిల్వలు లేకుండా ఉండాలని, దోమ తెరలను వాడాలని వైద్య సిబ్బంది సూచించారు. కాగా, మండలంలోని కొయ్యూరు గ్రామంలోని పలు ప్రాంతాల్లో కొయ్యూరు పీహెచ్‌సీ వైద్య సిబ్బం ది సోమవారం దోమల మందు పిచికారీ చేయించారు.ఆశా కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి రాపిడ్ ఫీవర్ సర్వే నిర్వహించారు. కార్యక్రమం లో సబ్ యూనిట్ ఆఫీసర్ హనుమంతు, హెల్త్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ వేణు గోపాలకృష్ణ, హెల్త్ సూపర్ వైజర్ రాంప్రసాద్, హెల్త్ అసిస్టెంటు ధర్మారావు, హైమావతి, సౌజన్య పాల్గొన్నారు.

సమన్వయంతో పని చేయాలి

చర్లరూరల్: మండల వైద్య శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేసి మండలంలోని వచ్చే సీజనల్ వ్యాధు లను అరికట్టాలని చర్ల ఎంపీడీఓ రుజఉదయ్య అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యా లయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పారిశుద్ధ్య పనులు ఎప్పటిక ప్పుడు పంచాయతీ అధికారులు పర్యవేక్షిం చాలని కోరారు. సమావేశంలో సత్యనారాయ ణపురం వైద్యాధికారిని దివ్యనయన, ఎంపీఓ ఎస్‌కె.వలి హజరత్, డీపీఎంఓ సత్యనారాయణ, వైద్య సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత

మణుగూరురూరల్: సింగరేణి పాఠశాలలో చదువుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థినికి భరోసా స్వచ్ఛంద సంస్థ సభ్యు రాలు ఉప్పుతల నీల తన పుట్టినరోజు సంద ర్భంగా సంవత్సరానికి అయ్యే ఫీజును సోమ వారం చెక్కు రూపంలో అందజేశారు. సహాయం అందించిన సభ్యురాలిని సంస్థ అధ్యక్షుడు ఎండి.అమీనద్దీన్ అభినందించారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు వరుణ్, తిరు పతి, స్కూల్ హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయు లు వేణు, కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టులకు వ్యతిరేకంగా పోస్టర్లు

భద్రాచలంఅర్బన్/పినపాక: భద్రాచలం పట్టణంతో పాటు పినపాక మండలంలోని పలు గ్రామాల్లో మావోయిస్టులకు వ్యతిరేకంగా ఆదివారం అర్ధరాత్రి పోస్టర్లు వెలిశాయి. మావోయిస్టులు చట్ట వ్యతిరేక కార్యకలాపా లకు పాల్పడుతుండడంతో పాటు అమాయక ఆదివాసీలను ఇబ్బంది పెడుతున్నారని అందు లో పేర్కొన్నారు. అంతేకాక పలు వివరాలు, పేలుళ్లలో గాయపడిన వారి ఫొటోలను సైతం అందులో ముద్రించారు. పినపాక మండలం లో పోస్టర్లు వేయడం ఈనెలలోనే ఇది రెండో సారి. కాగా, పోలీసులు వాటిని తొలగించారు.

రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా రమేశ్

ములకలపల్లి: తెలంగాణా రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా ములకలపల్లికి చెందిన నరాటి రమేశ్ ఎంపికయ్యారు. దుమ్ముగూడెం మండలంలో సోమవారం నిర్వహించిన సంఘ 2వ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభలో నూతన కమిటీని ప్రకటించారు. ములకలపల్లికి చెందిన రమేశ్‌తోపాటు, జిల్లా కమిటీ సభ్యుడి గా ఎంపీటీసీ భద్రంకు స్థానం దక్కింది.

మాజీ ఎంపీపీకి నివాళి

దమ్మపేట: అనారోగ్యంతో మృతి చెందిన మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పానుగంటి సత్యం భౌతిక కాయానికి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సోమవారం దమ్మపేటలో ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు నివాళులర్పించారు.

సమస్యలు పరిష్కరించాలి

దుమ్ముగూడెం: మిషన్ భగీరథ కార్మికుల సమ స్యలను వెంటనే పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ భద్రాచలం ఏరియా డివిజన్ నాయకులు కొండా చరణ్ డిమాండ్ చేశా రు.సోమవారం మండలంలో పర్ణశాల పం ప్‌హౌస్ వద్ద మిషన్ భగీరథ కార్మికులను నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల్లో కాంగ్రెస్ మిషన్ భగీరథ కార్మికులకు ఇచ్చిన హామీని నెరవేర్చా లని అన్నారు. మిషన్ భగీరథ కార్మికులను పర్మినెంట్ చేయాల అన్నారు.పెట్రోల్ అలవెన్స్ ఇచ్చి కనీసం వేతనంగా రూ.26 వేలు ఇవ్వా లని డిమాండ్ చేశారు.

జన హృదయనేత వైఎస్‌ఆర్

దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశే ఖరరెడ్డి జయంతి వేడుకలను సోమవారం ఘనం గా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు, అభిమా నులు వైఎస్సార్ విగ్రహాలు, చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఆస్పత్రుల్లో పండ్లు, బ్రెడ్లు పంచిపెట్టారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన మహానేత వైఎస్.రాజశేఖరరెడ్డి అని కొనియాడారు. ఆరోగ్యశ్రీ, 108 వంటి పథకాల ద్వారా బడుగు బలహీన వర్గాల హృదయాలలో స్థానం సంపాదిం చుకున్నారని అన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


భద్రాచలంటౌన్: వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్


అశ్వారావుపేటరూరల్: వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే ఆదినారాయణ


అన్నపురెడ్డిపల్లి: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


మణుగూరురూరల్: వైఎస్‌ఆర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న కాంగ్రెస్ జిల్లా నాయకులు


మణుగూరుటౌన్: రెడ్డి సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో..


బూర్గంపాడు: నాగినేనిప్రోలులో వైఎస్‌ఆర్ జయంతి వేడుకల్లో అభిమానులు..


దుమ్ముగూడెం: వైఎస్‌ఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


పినపాక: బయ్యారం క్రాస్ రోడ్‌లో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు


అశ్వాపురం: కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ జయంతి..


కరకగూడెం: వైఎస్‌ఆర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

బొగ్గు బ్లాక్‌ల వేలం నిలిపివేయాలి

మణుగూరుటౌన్: సింగరేణిలో బొగ్గు బ్లాకుల అమ్మ కాన్ని వెనక్కి తీసుకోవాలని, ప్రైవేటీకరణను నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ జీఎం కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేస్తున్న దీక్షలు మూడో రోజుకు చేరుకున్నాయి. సోమవారం దీక్ష లకు సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, సీపీఐ నాయకులు సందర్శించి మద్దతు ప్రకటించి మాట్లాడారు. బీజేపీ 2015లో ఎంఎం డీఆర్ఏ(మైన్స్ మినరల్స్ డెవలప్‌మెంట్ రెగ్యులేటరీ) బిల్లులో మార్పు తెచ్చి బొగ్గు గనుల వేలం వేసి ప్రైవేట్ వారికి అప్పజెప్పిందన్నారు. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉండి అన్ని కార్మిక సంఘాలను రాజకీయ పార్టీలతో ఆందోళన కొనసా గిస్తే తాత్కాలికంగా బొగ్గు పనుల వేలంపాటలు నిలిపివేశారన్నారు. మరల నేడు మూడోసారి కేం ద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణకు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఈ దీక్షలో నాయకులు కుటుం బరావు, తోట రమేశ్, సర్వర్, తోట రమేశ్, ఆదర్ల రాములు, కన్యబోయిన ప్రసాద్, కొత్తపల్లి సీతారాములు, ఉమర్, రంగు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.


దీక్షలకు మద్దతిచ్చి మాట్లాడుతున్న సీపీఐ పట్టణ కార్యదర్శి సుధాకర్

పేదలకు 'చేయూత'నివ్వండి

కరకగూడెం: మండలంలో వృద్ధులు, ఒంటరి మహి ళలు, దివ్యాంగులు పింఛన్లకు దరఖాస్తులు చేసు కుని నెలలు గడుస్తున్నా ప్రభుత్వం నుంచి ఏమా త్రం స్పందన లేదని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందా మధు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం మండలంలోని చిరుమళ్ల గ్రామంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల గ్యారంటీ హామీ అయిన 'చేయూత'ను త్వరగా అమలుచేసి అర్హు లైన పేదలకు చేయూతనివ్వాలని కోరారు. సమావే శంలో పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బూర్గంపాడు: ఏళ్ల తరబడి అర్హులైన వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు ప్రభుత్వం ఆసరా పింఛన్లు మంజూరు చేయకుండా ఇబ్బందులు పెడుతుందని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు డి.పున్నంచంద్ ఆరోపించారు. సోమవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో బూర్గం పాడు మండలంలోనే సుమారు 2వేలమందికి పైగా అర్హులైనవారు పింఛన్లు మంజూరు కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టు ప్రదక్షణలు చేస్తు న్నారని తెలిపారు. ప్రభుత్వం కొత్త పింఛన్లు ఇస్తే తప్ప తాము ఏమి చేయాలేమని అధికారులు చెబుతున్నారని, ఇదే పరిస్థితి కొనసాగితే పింఛ న్లకు అర్హులైన వారితో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

చిర్రకుంట చెరువుకు బుంగ

కరకగూడెం: మండల పరిధిలోని రాయనిపేట గ్రామంలోని ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి చిర్రకుంట చెరువు కట్టకు బుంగా(రంధ్రం) పడి చెరువులోని నీరు వృథాగా బయటికి పోతోంది. సదరు ప్రాంతాన్ని స్థానిక రైతులు సందర్శించి మాట్లాడుతూ.. గతంలో చెరువుకట్టకు మరమ్మతు లు చేయమని ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టు కున్నా పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తద్వారా ఇప్పుడు కట్టకు గండి పడడంతో ఈ ఖరీఫ్ సాగు కష్టంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు దృ ష్టి సారించి గండిని పూడ్చి రైతులకు ఇబ్బంది లేకుండా చుడాలన్నారు.


చెరువు కట్టకు పడిన రంధ్రం నుంచి బయటికి పోతున్న నీరు

ఆస్పత్రిలో ఎమ్మెల్యే సమీక్ష


ఏరియా ఆస్పత్రిలో వైద్య సేవలపై అధికారులను ఆరా తీస్తున్న ఎమ్మెల్యే వెంకట్రావ్

భద్రాచలంఅర్బన్: భద్రాచలం ఏరియా ఆస్పత్రిని సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావ్ పరిశీలించారు. అనంతరం ఏరియా ఆస్పత్రిలో అభివృద్ధి సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రివ్యూ మీటింగ్‌లో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ పాల్గొన్నారు. హాస్పిటల్ సూపరింటెండెంట్ ముదిగొండ రామకృష్ణతో మాట్లాడి ఆస్పత్రి సమ స్యలు, ప్రజలకు నిత్యం అందించే వైద్య సదుపా యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రిలో ఎమర్జెన్సీ వార్డు, పీడియాట్రిక్ వార్డు, డయాలసిస్ కేంద్రాల్లో చికిత్స పొందుతున్న రోగు లను పరామర్శించి వారికి అందిస్తున్న వైద్య సేవ లను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆస్ప త్రిలో విద్యుత్‌కు అంతరాయం కలగకుండా అధికారులు చర్యలు తీసుకుని, రోగులను ఎటువం టి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆస్పత్రి అధికారులకు ఆయన సూచించారు. కార్యక్రమంలో ఏరియా ఆస్పత్రి వైద్యుడు, ఆర్ఎంఓ రాజశేఖర రెడ్డి, మల్లేష్, సంతోష్, నర్సింగ్ సూపరింటెండెంట్ యశోద, సినియర్ అసిస్టెంట్ యం.విజయ్, ఇతర ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిబసు ఆదర్శప్రాయుడు

చర్ల: జ్యోతిబసు వామపక్ష భావజాలాలు కలిగి ప్రజాదరణ కలిగిన ఆదర్శప్రాయుడని, ఆయనను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పలువురు సీపీఎం నేతలు పేర్కొన్నారు.

జ్యోతిబసు 110వ జయంతిని పురస్కరించు కొని చర్లలోని బీఎస్ రామయ్యభవన్‌లో ఏర్పాటు చేసిన జ్యోతిబసు జయంతి వేడుకల్లో పలువురు నాయకులు పాల్గొని మాట్లాడారు. అంతకుముందు కార్యాలయంలో ఏర్పాటు చేసిన జ్యోతిబసు చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మచ్చా రామారావు, నాయకులు పామారు బాలాజీ, బం దెల చంటి, దొడ్డి హరినాగవర్మ, వందె నర్సిం హారావు, ఈసంపల్లి రమేష్, మల్లారపు నర్సిం హారావు, పూస భద్రకేళి, ఈసంపల్లి గోపమ్మ తదిత రులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

సాక్షి నెట్‌వర్క్: నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ జన్మదిన వేడుకలను సోమవారం పలు చోట్ల ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయా ప్రాంతాల్లో కాంగ్రెస్ నాయకు లు కార్యక్రమాలు నిర్వహించగా.. ఎమ్మెల్యే స్వయంగా కొన్ని చోట్ల పాలుపొందారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. కార్యకర్తలు రక్త దాన కార్యక్రమాలు నిర్వహించగా.. చంద్రుగొండ లో రక్తదానం చేశారు. కాగా, ఎమ్మెల్యే పుట్టిన రోజును పురస్కరింకుని నాయకులు, కార్యకర్తలు వృద్ధులకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేశారు. గర్భిణులకు పండ్లు, కోడిగుడ్లను పంపిణీ చేశారు.


ములకలపల్లి: రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

ఎస్సై కుటుంబానికి న్యాయం చేయాలి


ములకలపల్లిలో రాస్తారోకో చేస్తున్న యువకులు

అశ్వాపురం: అశ్వారావుపేట పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై గా విధులు నిర్వర్తిస్తున్న శ్రీరాముల శ్రీనివాస్ మృ తికి కారకులైన వారికి శిక్షించి శ్రీనివాస్ కుటుం బానికి న్యాయం చేయాలని దళిత సంఘాల ఆధ్వ ర్యంలో సోమవారం మండల కేంద్రంలో అంబే డ్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గద్దల నాగేశ్వరరావు, ఎంఆర్‌పీఎస్ జిల్లా నాయ కుడు ఇసంపల్లి కృష్ణ, మాలమహానాడు జిల్లా కార్య దర్శి కాలువ సంసోన్, మేకల భాస్కర్, మామిడాల శివయ్య, రాజు, ఏఐటీయూసీ నాయకులు సాయి, ప్రేమ్‌కుమార్, గౌతమ్ పాల్గొన్నారు.

ములకలపల్లి: ఉన్నతాధికారుల వేధింపుతో బలవ న్మరణానికి పాల్పడ్డ అశ్వారావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు యువకులు డిమాండ్ చేశారు. ఎస్సై అకాల మృతికి నిరసనగా ములకలపల్లి యూత్ ఆధ్వర్యంలో సోమవారం ములకలపల్లిలో రాస్తా రోకో చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. గుం పుల రవితేజ, పొక్కిలి డానియేల్, గోలి సందీప్‌కు మార్, కాళ్ల నాగరాజు, బాలాజీ పాల్గొన్నారు.

శ్రీనివాసాచారికి అవార్డు


అవార్డు అందుకుంటున్న శ్రీనివాసాచారి

అశ్వాపురం: మండలంలోని మొండికుంటకు చెందిన వాస్తు సిద్ధాంతి పదిరావూరి శ్రీనివాసా చారికి విశ్వజ్యోతి పరిషత్ బాధ్యులు అవార్డు ప్రకటించారు. హైదరాబాద్‌లో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆయనకు విశ్వజ్యోతి అవార్డు అందజేసి సత్కరించారు.

డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

అశ్వారావుపేటరూరల్: మండలంలోని పెద వాగు ప్రాజెక్టు గ్రామంలోగల తెలంగాణ గిరిజన మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.జయ సోమవారం ఓ ప్రక టన లో తెలిపారు. ఇంటర్ విద్యను పూర్తి చేసిన గిరిజన బాలికలు బీఏ, బీకాం, బీకాం (సీఏ), బీజెడ్సీ, ఎంపీసీ గ్రూపులలో ఈ నెల 10, 11వ తేదీల్లో స్థానిక కళాశాలలో స్పాట్ కౌన్సెలింగ్ ఉంటుందని, అసక్తి, అర్హత ఉన్న విద్యార్థినిలు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటలలోపు హాజరు కావొచ్చని తెలిపారు. విద్యార్థినులు కులం, టీసీ, ఆధార్ కార్డు, ఆదాయ పత్రాలు, 8 పాస్ ఫొటోలతో హాజరు కావాలని కోరారు.

జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా యుగంధర్

దమ్మపేట: ఆర్యవైశ్య సంఘం జిల్లా నూతన వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దమ్మపేటకు చెందిన దారా యుగంధర్ ఎంపికయ్యారు. ఈ మేరకు సోమవారం జిల్లా అధ్యక్షులు దారా రమేష్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భం గా పలువురు ఆర్యవైశ్యులు యుగంధర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. నగేష్ కుమార్, విజయభాస్కర్, చంద్రశేఖర్, రాంభద్రం, నగే ష్, శివకృష్ణ, వీరేశ్వరరావు పాల్గొన్నారు.

హనుమాన్ చాలీసా

దమ్మపేట: మండల పరిధిలోని ముష్టిబండ గ్రామ శివారులో ఉన్న దుర్గమల్లేశ్వరస్వామి ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణాన్ని సోమవారం నిర్వహించారు. ముందుగా శివాలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకం, బిల్వార్చన తదితర పూజా కార్యక్రమాలను అలయ పురోహితులు ఘనం గా నిర్వహించారు. ముష్టిబండ గ్రామానికి చెం దిన కూకలకుంట శ్రీనివాసరావు, పోలమ్మ దంపతులు ఆలయంలో హనుమాన్ చాలీసాను ఏర్పాటు చేయగా, భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

విద్యుత్ కోతలు తగ్గించాలి

దమ్మపేట: గృహ సంబంధిత, రైతులకు అందించే విద్యుత్ సరఫరాలో కోతలను తగ్గించాలని కోరుతూ.. భారతీయ జనతా పార్టీ నాయకులు, విద్యుత్ సబ్ స్టేషన్ ఏఈ సాయికిరణ్‌కు వినతిప త్రం అందజేశారు. సోమవారం మందలపల్లి సబ్ స్టేషన్‌లో ఏఈను, స్థానిక బీజేపీ నాయకులు మర్యా దపూర్వకంగా కలిసి వినతి అందించారు. కార్యక్ర మంలో నాయకులు కోలికపోగు ముసలయ్య, దుర్గాప్రసాద్, మడివి రవి, ప్రశాంత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు సామగ్రి వితరణ

మణుగూరురూరల్: మున్సిపాలిటీ పరిధిలోని శివ లింగాపురంలో సింగరేణి సేవా సమితి సహకారం తో నిర్వహిస్తున్న సత్యసాయి ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల పాఠశాలలకు మణుగూరు తహ సీల్దార్ వి.రాఘవరెడ్డి ఆధ్వర్యంలో బీరువా, కూల ర్, 50 కేజీల బియ్యం, పప్పు, చింతపండును సోమ వారం అందజేశారు. అలాగే విద్యార్థులకు పుస్త కాలు, పెన్నులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ లీలావతి, శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది, పాఠ శాల నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సైల బాధ్యతలు స్వీకరణ



సీఐ అశోక్‌ను కలిసిన దుమ్ముగూడెం ఎస్సై వెంకటప్పయ్య


గుండాల ఎస్సై రాజమౌళి


ములకలపల్లి ఎస్సై రాజశేఖర్

ములకలపల్లి: ములకలపల్లి ఎస్సైగా కె.రాజశేఖర్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇటీ వల జరిగిన సాధారణ బదిలీల్లో ములకలపల్లి ఎస్సైగా పనిచేసిన రాజమౌళి గుండాలకు ట్రాన్స్ ఫర్‌కాగా, గుండాల ఎస్సైగా విధులు నిర్వహించిన రాజశేఖర్ ములకలపల్లికి వచ్చారు. ఈసందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ.. మండలంలో శాం తిభద్రతల పరిరక్షణే ప్రధాన ధ్యేయమని అన్నారు.

దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండల ఎస్సైగా బదిలీపై వచ్చిన వెంకటప్పయ్య సోమవారం బాధ్య తలు చేపట్టారు. ఇటీవల జరిగిన బదిలీలలో ఇక్కడ విధులు నిర్వహిస్తున్న కేశవరావు కొత్తగూడెం వీఆర్‌కు బదిలీ కాగ ఏడుళ్లబయ్యారం పోలీస్‌స్టేషన్ లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న వెంకటప్పయ్య ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఎస్సైకు స్టేషన్ సిబ్బంది అభినందనలు తెలియచేశారు.

గుండాల: గుండాల ఎస్సైగా రాజమౌళి సోమ వారం విధుల్లో చేరారు. ఇక్కడ పనిచేసిన రాజశేఖర్ ములకలపల్లి బదిలీ కాగా ములకలపల్లిలో పనిచే సిన రాజమౌళి గుండాలకు బదిలీ అయ్యారు. సోమ వారం విధుల్లో చేరిన ఆయన మాట్లాడుతూ మండ లాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

న్యాయవాదుల నిరసన


భద్రాచలంఅర్బన్: నిరసన తెలియజేస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

మణుగూరురూరల్: భద్రాచలంలో ఓ న్యాయ వాదికి పోలీసులు సంకెళ్లువేసి తీసుకెళ్లడాన్ని ఖండి స్తూ మణుగూరు ఫస్ట్‌క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్ట్ న్యాయవాదులు సోమవారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు దాసరి కవిత, కందిమళ్ల నర్సింహారావు, పోశం భాస్కర్, మేదరమెట్ల శ్రీనివాసరావు, సర్వేశ్వర రావు, రామ్మోహన్‌రావు, జాడి చొక్కయ్య, నగేష్ కుమార్, అశోక్ కుమార్, రుద్ర వెంకట్, వెంకట రత్నం, రమేష్, సంధ్య, వాసవి పాల్గొన్నారు.

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పోలీసులు న్యాయ వాది కృష్ణ ప్రసాద్‌ను అక్రమంగా అరెస్టు చేయడం తో పాటు అరెస్టు సందర్భంలో వ్యవహరించిన తీరును నిరశిస్తూ భద్రాచలం బార్ అసోసియేషన్ నిరసనకు దిగింది. ఇందులో భాగంగా సోమవారం భద్రాచలంలోని జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రీ ట్‌కు భద్రాచలం బార్ అసోసియేషన్ సభ్యులు విధులకు హాజరుకామంటూ మెమోరాండం అంద జేశారు. అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శు లు టి.చైతన్య, పి.శ్రీనివాసాచారి తదితరులు మాట్లాడుతూ.. న్యాయవాది కృష్ణ ప్రసాద్‌ను హేయమైన నేరస్థుడిగా పరిగణిస్తూ చేతులకు సం కెళ్లు వేయడాన్ని తప్పుబట్టారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఎంవీ రమణ, జాయింట్ సెక్రటరీ సీహెచ్ విద్యాధరి, ట్రెజరర్ బి.రమేష్‌బాబు, లైబ్రరీ సెక్రెటరీ పి.వెంకటేశ్వర్లు, గేమ్స్ అండ్ కల్చరల్ సెక్ర టరీ పి.రామాంస, మహిళా ప్రతినిధి పి.కవిత, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు పాల్గొన్నారు.